

# సూర్య

క్రాంతి దినపత్రిక

www.suryaa.com

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

బుధవారం,13 ఆగస్టు 2025

8 పేజీలు


## యుద్ధప్రాతిపదికన పీ-4లో
# బంగారు కుటుంబాల అనుసంధాన ప్రక్రియ

- అధికారులకు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశాలు
- జిల్లా అధికారులు,ఎండిపిఓలు,మునిసిపల్ కమిషనర్లతో టెలి కాన్ఫరెన్స్



**ఏలూరు,మేజర్‌న్యూస్:** పీ4 కార్యక్రమంలో బంగారు కుటుంబాలకు అవసరమైన నీడ్ అనాలసిస్ సర్వే మరియు మార్గదర్శులతో బంగారు కుటుంబాల అనుసంధాన ప్రక్రియను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు.పీ4 కార్యక్రమంపై మంగళవారం సాయంత్రం జిల్లా అధికారులు, ఎండిపిఓలు, మునిసిపల్ కమిషనర్లతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ పీ4 కార్యక్రమంలో నీడ్ అనాలసిస్ సర్వే, మార్గదర్శులతో బంగారు కుటుంబాల అనుసంధాన ప్రక్రియ నూరుశాతం పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. మార్గదర్శులపై ఎటువంటి ఒత్తిడి లేకుండా స్వచ్ఛందంగా నమోదయ్యేలా చూడాలన్నారు. జిల్లాలో ఇప్పటికే నీడ్ అనాలసిస్ సర్వే,మార్గదర్శులతోబంగారు కుటుంబాల అనుసంధాన ప్రక్రియ పనులు 96శాతం పూర్తి చేయడం జరిగిందని,నీడ్అనాలసిస్ సర్వేలో బంగారు కుటుంబాల చేయూతకు అవసరమైన పనుల ప్రాధాన్యతలలో మొదటిమూడు ప్రాధాన్యతలను తెలుసుకోవాలని, మండల స్థాయి అధికారులు, మునిసిపల్ కమిషనర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకునిను లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు.

## పోడూరు తహసిల్దార్ ఫాజిల్‌ను
# అభినందించిన జిల్లా కలెక్టర్



**భీమవరం,మేజర్‌న్యూస్:** ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖకు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా పోడూరు మండలం నుండి సేకరించిన లక్ష రూపాయల డ్రాఫ్ట్‌ను పోడూరు మండల తహసిల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ మంగళవారం పిజిఆర్ఎస్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్, జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షులు చదలవాడ నాగరాణికి అందజేశారు. ఈసందర్భంగా జిల్లాకలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూఈపోడూరు మండలం నుండి సభ్యత్వ నమోదు ద్వారా సేకరించి రూ.లక్ష డ్రాఫ్ట్‌ను అందజేసినందుకు తహసిల్దార్ ఫాజిల్ ను కలెక్టర్ అభినందించారు. దీనిని స్ఫూర్తిగా తీసుకొని జిల్లాలోని తహసిల్దార్లు కూడా పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు ద్వారా విరాళాల సేకరించి రెడ్‌క్రాస్‌కు అందించాలన్నారు. రెడ్‌క్రాస్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం వలనజిల్లా గర్వించే విధంగా ఇప్పటికే గోల్డ్‌మెడల్ సాధించడం జరిగిందన్నారు. పోడూరు తహసిల్దార్ ఫాజిల్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వ నమోదుకు ఈ ఏడాది జనవరిలో కూడా ఒక లక్ష రూపాయలను అందజేయడం జరిగింది. ఈసందర్భంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డీఈవోఇ. నారాయణ, సమగ్ర విద్య ఎపిసి పి.శ్యాంసుందర్, తదితరులు ఉన్నారు.

## కార్యకర్తల సంక్షేమమే
# టిడిపి ధ్యేయం..

- బీమా సొమ్ము రూ.5 లక్షలు అందజేసిన మంత్రి రామానాయుడు



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** కార్యకర్తల సంక్షేమం,క్షేమమే ద్వేయంగా తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పోడూరు మండలం కొమ్ముచిక్కాల గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త కుంచర్లపాటి సోమరాజు ప్రమాదవశాత్తు మృతి చెందడంతో కార్యకర్తల సంక్షేమ నిధి నుంచి రూ.5లక్షల ప్రమాద బీమా సొమ్మును మృతుని కుటుంబానికి ఆయన అందజేశారు.ఈసందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ టిడిపి సభ్యత్వం కింద రెండేళ్లకు వంద రూపాయలు చెల్లిస్తే రూ.5లక్షల ప్రమాద బీమా సౌకర్యం వర్తిస్తుందన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన వ్యక్తిని తీసుకు రాలేకపోయినా అతని కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకునేందుకు ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు.భారతదేశంలో ఏపార్టీ సభ్యత్వానికి - తరువాయి 2లో..



## ఆరేళ్ల క్రితం తప్పిపోయిన తల్లీ,పిల్లలను
# తిరిగి అప్పగించిన పోలీసులు

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఉత్తర్వుల మేరకు జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై 'ఆపరేషన్ ట్రేస్' కార్యక్రమం కింద,ఆరు సంవత్సరాల క్రితం నమోదైన మిస్సింగ్ కేసును డీఎస్పీ డి.శ్రావణ్ కుమార్ స్పెషల్ టీమ్ తప్పిపోయినటు వంటి వారిని కనుగొని రక్త బంధువులకు అప్పగించారు. మంగళవారం డిఎస్‌పి విలేకరులకు వివరాలు వెల్లడించారు. 2019లో ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెంబర్ 222/2019 కింద,ఒక మహిళ ,ఆమె ఇద్దరు చిన్నారులు (అప్పట్లో వయసు 3 సంవత్సరాలు,2 సంవత్సరాలు) మిస్సింగ్‌గా ఉన్న కేసు నమోదైంది. గృహ కలహాల కారణంగా ఆ మహిళ పిల్లలతో కలిసి ఎవరికి చెప్పకుండా ఇల్లు విడిచి వెళ్లిపోయింది. అప్పటి నుండి కుటుంబ సభ్యులు, పోలీసు విభాగం తీవ్రంగా వెతికినా వారి ఆచూకీ దొరకలేదు.ఆపరేషన్ ట్రేస్"లో భాగంగా, స్పెషల్ టీమ్ ఇన్‌చార్జ్, కైకలూరు టౌన్ ఎస్ఐ వెంకటకుమార్ ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్ కనకాంబరం, హెడ్ కానిస్టేబుల్ పాండురంగరావు, కానిస్టేబుల్ విజయ్ కుమార్, మహిళా కానిస్టేబుల్ చైతన్య సాంకేతిక పరిజ్ఞానం - తరువాయి 2లో..

## సిఎం చంద్రబాబును కలిసిన
# ఎంఏ షరీఫ్,నాయుడు



**అమరావతి/నరసాపురం,మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి,కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మర్యాద పూర్వకంగా కలిశారు.అమరావతిలో ముఖ్యమంత్రి కార్యాలయంలో మంగళవారం వీరు ఇరువురు కొద్దిసేపు మాట్లాడారు.

నరసాపురంలో పార్టీ అభివృద్ధి, తదితర విషయాలపై చంద్రబాబు నాయుడు ఆరాతీశారు.పార్టీ అభివృద్ధికి పూర్తి సహకారం అందించవలసిందిగా నాయుడును కోరారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు ఎంఏ షరీఫ్ పాల్గొన్నారు.

# ఎస్సి,ఎస్టీ దాడుల నివారణకు చట్టాలు ఉపయోగించుకోవాలి




- ఉమ్మడి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రత్నప్రసాద్

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాలు ప్రకారం మంగళవారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనం నందు షెడ్యూల్ కులాలు, షెడ్యూలు తెగలపై దాడులు,1955 ప్రజా పౌర హక్కులు 1989 షెడ్యూల్ కులాల షెడ్యూల్ తెగల చట్టాల పైన అవగాహన సదస్సును నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు మాట్లాడుతూ షెడ్యూల్ కులాలు షెడ్యూలు తెగలపైన దాడులను ఎదుర్కోవటానికి సంబంధిత చట్టాలు ఉపయోగించుకుని రక్షణ పొందవచ్చునని అన్నారు.పోలీసు స్టేషన్లలో బాధితుల ఫిర్యాదును నమోదు చేయకపోయినట్లేనా వాటిని ప్రైవేటు కంప్లైంటు ద్వారా కోర్టులలో దాఖలు చేయవచ్చునని తెలియజేశారు. ఈ చట్ట ప్రకారం ప్రతి జిల్లాలలో జిల్లా కలెక్టరు ఆధ్వర్యంలో ప్రతి మూడు నెలలకు ఒక పర్యాయము విజిలెన్స్,మానిటరింగు కమిటీ ఏర్పాటు చేసి,షెడ్యూల్ కులాలు,షెడ్యూల్ తెగల కేసుల పురోగతిపైన సమీక్షించాల్సి ఉందని తెలియజేశారు.పౌర హక్కుల రక్షణ చట్టం ప్రకారం ప్రతి పౌరుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని,ప్రతి పౌరుడు స్వేచ్ఛగా జీవించడానికి ప్రాథమిక హక్కులు కల్పించిందని ఈ ప్రాథమిక హక్కులకు భంగం కలిగిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సహాయాన్ని పొందవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు డి.యస్.పి శ్రావణ్ కుమార్, న్యాయవాది పి.రత్నరాజు, సోషల్ వర్కర్ మేతర అజయ్ బాబు,తదితరులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ




**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు హర్ ఘర్ తిరంగా ర్యాలీని రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ,జిల్లా అధికారి జి.సత్యనారాయణ ఆద్వర్యంలో జిల్లా గృహ నిర్మాణ సంస్థ కార్యాలయం నుండి బయలుదేరి జిల్లా కోర్టు సెంటర్ ,ఫైర్ స్టేషన్ సెంటర్,జిల్లా పరిషత్ కార్యాలయం మీదుగా తిరిగి గృహ నిర్మాణ సంస్థ కార్యాలయం వరకు నిర్వహించారు. భారత మాత కి జై , జై భారత్ , జై జై భారత్ ప్రతి ఇంటిపై భారత జాతీయ జండా ఎగురవేయాలి అనే నినాదాలతో ర్యాలీ సాగింది.ఈ కార్యక్రములో భాగంగా జిల్లా గృహ నిర్మాణ సంస్థ కార్యాలయం వద్ద ముగ్గుల పోటీలు,పాటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందించారు. ఈ కార్యాలయములో గృహ నిర్మాణ సంస్థ, సిబ్బంది కార్యనిర్వాహక ఇంజనీర్లు, ఉపకార్య నిర్వాహక ఇంజనీర్లు, సహాయక ఇంజనీర్లు, వర్క్ ఇన్స్పెక్టర్ ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

# ఆల్బెండోజోల్ పంపిణీ



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం జాతీయ నులిపురుగుల నివారణ దినం సందర్భంగా విద్యార్థులకు ఆల్బెండోజోల్ 400 ఎంజి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ గుత్తా గిరిబాబు విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ 19 సంవత్సరాల వయస్సు వరకు విద్యార్థులు ఈ టాబ్లెట్‌ని తీసుకోవడం ద్వారా నులిపురుగుల ద్వారా సంక్రమించే ఇన్ఫెక్షన్స్ నివారించవచ్చుని తెలియజేశారు.ఈరోజు హాజరుకాని విద్యార్థులకు ఈనెల 20న మరొకసారి మందు పంపిణీ చేస్తామని తెలియజేశారు.

## నేడు,రేపు ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమం

- విద్యార్థుల హక్కులను హరించే ఉత్తర్వులు రద్దు చేయాలి




**ఏలూరు,మేజర్‌న్యూస్ :** పాఠశాల విద్యాశాఖ, ఇంటర్ బోర్డు పాఠశాల ఆవరణలోకి విద్యార్థి సంఘాల అనుమతి నిరాకరిస్తూ ఇచ్చిన ఉత్తర్వులు రద్దు చేయాలని స్థానిక సిఐటియు కార్యాలయంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ నెల 13, 14 తేదీలలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమాన్ని పిలుపునిస్తున్నట్లు రౌండ్ బుల్ నిర్ణయించడం జరిగింది. ఈ సమావేశానికి . అధ్యక్షత ఎస్ఎఫ్ఐ నగర ఉపాధ్యక్షుడు ఎం జయంత్ వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెలెనిన్.పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు కేనారి. రౌండ్బుల్ విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడారు.

ఉత్తర్వులు విద్యార్థుల హక్కులను కాలరాసే విధంగా ఉన్నాయని వెంటనే వాటిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసారు. రాజకీయ పార్టీలకు విద్యార్థిసంఘాలకు వ్యత్యాసం ఉందని రెండింటిని ఒకే కాటిన కట్టడం మంచిది కాదని తెలియజేశారు. టిడిపి ప్రతిపక్షంలో ఉన్నసమయంలో నారా లోకేష్ విద్యార్థి సంఘాలను పిలిచి సమస్యలను విని మీరు గట్టిగా పోరాడండి అంటూ అందరిని ప్రోత్సహించారని, అధికారంలోకి వచ్చాక వెంటనే విద్యార్థి సంఘాలపై ఇటువంటి నిబంధనలు విధించడం మాట మార్చడమే అని తెలిపారు.ఉత్తర్వులు వెంటనే వెనక్కితీసుకోవాలని డిమాండ్ చేస్తూ, విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని కోరారు.

# 162 పల్లె వెలుగు,15 ఎక్స్‌ప్రెస్ బస్సులలో ఉచిత సౌకర్యం



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ రాష్ట్రవ్యాప్తంగా సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఈ నెల 15 నుండి ప్రవేశపెడుతున్న స్త్రీశక్తి ఉచిత బస్సు పథకం విధి విధానాలపై మంగళవారం జిల్లా ప్రజా రవాణా శాఖ అధికారి ఎస్. కె.షబ్నం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉచిత బస్సులలో ఏలూరు జిల్లా వ్యాప్తంగా ఏలూరు,జంగారెడ్డిగూడెం, నూజివీడు డిపోల నుండి 162 పల్లె వెలుగు బస్సులు,15 ఎక్స్‌ప్రెస్ సర్వీసులు ఈ పథకానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఏలూరు నుండి 23, జంగారెడ్డిగూడెం నుండి22,నూజివీడు నుండి18 రూట్ల మొత్తం 63 రూట్లు నందు ఉచితంగా ప్రయాణించవచ్చుని, పల్లె వెలుగు,అల్ట్రా పల్లె వెలుగు,ఎక్స్‌ప్రెస్ సర్వీసులలో ప్రయాణించవచ్చుని అంతర్రాష్ట్ర సర్వీసులకి పూర్తిగా టిక్కెట్ ధర చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. బాలికలు,మహిళలు,ట్రాన్స్ జెండర్స్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు కార్డులైన ఆధార్, ఓటర్ కార్డులను చూపించి జీరో టిక్కెట్ తీసుకుని ప్రయాణించవచ్చుని తెలియజేశారు. ప్రయాణ సమయంలో బస్సులు ఎక్కే సమయంలో ఒకరినొకరు తోసుకోకుండా బస్సు ఎక్కాలని, తోపులాట వల్ల నగలు,సెల్ ఫోన్లు దొంగతనాలు జరిగే అవకాశం ఉన్నది కాబట్టి జాగ్రత్తగా ఉండాలని షబ్నం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ బి.వాణి, పిఆర్వో నరసింహం పాల్గొన్నారు.

## కార్యకర్తల సంక్షేమమే టిడిపి ధ్యేయం..

మొదటిపేజీ తరువాయి

ప్రమాద బీమా సౌకర్యం లేదని, టిడిపి కార్యకర్తల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్రవిద్యాశాఖ మంత్రి లోకేష్ తీసుకువచ్చా రంటూ కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పోదూరుమండల అధ్యక్షుడు గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు,కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఆరేళ్ల క్రితం తప్పిపోయిన తల్లీ,పిల్లలను తిరిగి అప్పగించిన పోలీసులు

మొదటిపేజీ తరువాయి

ఉపయోగించి, తెలంగాణ రాష్ట్రం వరంగల్ జిల్లాలో ఈముగ్గురినీ గుర్తించారు.స్పెషల్ టీమ్ వరంగల్ వెళ్లి, మిస్సింగ్ వ్యక్తులను ఏలూరుకు తీసుకువచ్చి,వారిబంధువుల సమక్షంలో భర్తకు అప్పగించారు. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసును చేదించి, మిస్సింగ్ వ్యక్తులను సురక్షితంగా కుటుంబానికి చేర్చినందుకు, ఫిర్యాదిదారుల బంధువులు ఏలూరు జిల్లా పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. విలేకరుల సమావేశంలో డిఎస్పి శ్రావణ్ కుమార్, స్పెషల్ టీమ్ ఇన్‌చార్జ్ కైకలూరు టౌన్ ఎస్ఐ వెంకట కుమార్, ఏలూరు రూరల్ ఇన్‌చార్జ్ ఎస్ఐ నాగబాబు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వృద్ధుడి మృతి

**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్ :** రోడ్డుపై నడుచుకుంటూ వెళుతున్న వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అతను ఘటన స్థలంలోనే మృతి చెందాడు. ఈ ఘటన ద్వారకాతిరుమల పోలీస్ స్టేషన్ పరిధిలో లైన్ గోపాలపురం వద్ద మంగళవారం చోటు చేసుకుంది. అతడిని ఢీకొన్న వాహనం గురించిన వివరాలను ద్వారకాతిరుమల పోలీసులు సేకరిస్తున్నారు. హైవే సేఫ్టీ సిబ్బంది మృతదేహాన్ని ఏలూరు సర్వజన ఆస్పత్రికి తరలించారు.

## నేడు బార్ అసోసియేషన్ ఎన్నికలు

నరసాపురం, మేజర్ న్యూస్ :నరసాపురం బార్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నికలు బుధవారం నిర్వహిస్తున్నట్లు ఎన్నికల అధికారి, సీనియర్ న్యాయవాది నల్లిమిల్లి జోసెఫ్ తెలిపారు. ఇప్పటికే 10పదవులకు ఎన్నిక ఏకగ్రీవం అయిందని ఆయన వెల్లడించారు. బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తో పాటు నాలుగు కార్యవర్గ సభ్యుల పదవులకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు.ప్రధాన కార్యదర్శి పదవికి విన్నా సూర్యప్రకాశ్ రావు, రొక్కాల గ్లాడ్ స్టన్ కుమార్, కార్యవర్గ సభ్యుల పదవులకు కొప్పర్తి వెంకట కృష్ణమూర్తి, పులపర్తి హర్షవర్ధన్, గోరింకల వినోద్ కుమార్, కొల్లాటి ఆదినారాయణ, కంభాల స్వర్ణ పోటీ పడుతున్నారని జోసెఫ్ తెలిపారు. ఎన్నికలు బుధవారంకోర్టు ప్రాంగణంలోని లైబ్రరీ హాల్ లో జరుగుతాయన్నారు. ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 4 గంటల వరకు ఎన్నిక జరుగుతుందని ఆ తర్వాత ఓట్లను లెక్కించి ఫలితాలు వెల్లడిస్తామని జోసెఫ్ తెలిపారు.

## ఉచిత బస్సు పథకంలో

# వికలాంగులను చేర్చాలి

**ఏలూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఈ నెల 15వ తేదీ నుండి ప్రవేశపెడుతున్న స్త్రీ శక్తి పథకంలో వికలాంగులను కూడా చేర్చాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్.పి.ఆర్.డి జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బి. సోమయ్య, అధ్యక్షులు కుందేటి జయరాజు, కార్యదర్శి ఎస్‌కె సుభాషిణి మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని అవయవాలు సరిగా ఉన్న వాళ్లకు ఇచ్చే ప్రోత్సాహకాన్ని వికలాంగులకు కూడా వర్తింపజేయాలని ఆ సంఘం జిల్లా కమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. మానసిక,శారీరక వికలాంగులకు ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో కొంత రాయితీ ఇస్తున్నదని,కొంత ఛార్జీలు వసూలు చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం వసూలు చేసే చార్జీలను పూర్తిగా రద్దుచేసి,పూర్తి రాయితీ కల్పించాలని, వికలాంగులకు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే సౌకర్యాన్ని కల్పించాలని ఆ మేరకు ప్రభుత్వం విడుదల చేసిన జీఓ నెంబర్ 27లో సవరణలు తీసుకువచ్చి వికలాంగులు అందరికీ కూడా ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేసే విధంగా చూడాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో వికలాంగుల సంఘాల తరపున ఆందోళన చేపడుతామని ఆ ప్రకటనలో తెలిపారు.

# సమరయోధులను స్మరించుకోవాలి






– బిజెపి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం

**పాలకొల్లు, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమం జరిగింది. 79 వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం కెనాల్ రోడ్డులోని గాంధీ బొమ్మల సెంటర్ వద్ద నుండి యడ్ల బజారు వరకు భారతీయ జనతా పార్టీ పాలకొల్లు పట్టణ శాఖ అధ్యక్షులు కొల్లి కొండా ప్రసాద్ ఆధ్వర్యంలో ఏ ఎస్ ఎన్ ఎం గవర్నమెంట్ కాలేజీ విద్యార్థినీ విద్యార్థులచే సుమారుగా 100 మీటర్ల జాతీయ జెండా 100 కర్ర జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు కొల్లి కొండా ప్రసాద్ , జిల్లా కమిటీ వైస్ చైర్మన్ యర్రంశెట్టి పద్మారావు ,డిఆర్‌యుసిసి మెంబర్ జక్కంపూడి కుమార్ ,ఉన్నట్ల కబర్ది ,కె.వి కృష్ణవర్మ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం తమ ప్రాణాలు అర్పించిన స్వాతంత్య్ర సమరయోధులను ప్రజలందరూ స్మరించుకోవాలని అలాగే భారతదేశాన్ని అభివృద్ధి పదంలో నడిపించడానికి ప్రజలందరూ జాతీయ భావంతో ఐకమత్యంగా కృషి చేయాలని తెలియజేస్తూ స్వాతంత్ర దినోత్సవం,జాతీయ జెండా విశిష్టతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పట్టణ కార్యదర్శులు మల్లవోలు సురేష్, చెరుకూరి శ్రీనివాసరావు, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి గవర పవన్ నాయుడు,బోడా కనకరాజు, బేతిరెడ్డి మల్లికార్జున రెడ్డి, నాళం బాబి, నందా అప్పలస్వామి, వి దుర్గాప్రసాద్, పడవల ఉమా శ్రీనివాసు, వినుకొండ శేషాద్రి, బెల్లంకొండ నరసింహారావు, తెలనాకుల కిషోర్ గుప్తా, ధనాని సూర్య ప్రకాష్, గాదె వెంకన్న, బోనం నరసయ్య, తులా రామలింగేశ్వర రావు, శిడగం సురేంద్ర, మండెల రజని, విన్నకోట గోపి, పిట్టా లక్ష్మీనారాయణ, పిరాట్ల శ్రీనివాస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నులిపురుగులను నులిమేద్దాం



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** స్థానిక జి.వి.ఎస్.వి.ఆర్.ఎం మున్సిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్ నందు జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా హెల్త్ సూపర్వైజర్ సీతామ హాలక్ష్మి విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ గోళ్లను చిన్నవిగా. శుభ్రంగా ఉంచుకోవాలనీ. ఎప్పుడూ శుభ్రమైన నీటిని త్రాగాలని. ఆహారాన్ని ఎప్పుడు కప్పి ఉంచి. కూరగాయలు. పళ్ళను నీటితో కడిగి. ఏదైనా తిన్న తర్వాత,మరుగుదొడ్డి వాడిన తర్వాత చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోవాలని. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచు కొని. బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన చేయకుండా ఎప్పుడూ మరుగుదొడ్డినే ఉపయోగించాలని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం విద్యార్థులందరికీ టాబ్లెట్లు మింగించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రాజ్యలక్ష్మి. ఆశ వర్కర్ సునీత. ప్రధానోపాధ్యాయు లు భవానీ ప్రసాద్ రాయపూడి. జి వెంకటేశ్వర్లు. మధు. నందిని .లీలా కుమారి. పాల్గొన్నారు.

# ప్రతిభ కనబరిచిన పేద విద్యార్థులకు 3ఎఫ్ ఆర్థిక సాయం





**పెంటపాడు, మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెం నియోజకవర్గం జువ్వలపాలెం లోని 3ఎఫ్ యాజమాన్యం ప్రతిభ కనబరిచిన పేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందించింది. ఈ సంవత్సరం అందిస్తున్న మాదిరిగానే ఈ సంవత్సరం కూడా అందిస్తున్నట్లు గా యాజమాన్యం తెలియజేసింది. చదువులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పేద విద్యార్థిని విద్యార్థులు పదిమందికి జి ఎస్ ఆర్ నిధుల నుండి ఐదు లక్షల 61 వేల రూపాయల ఆర్థిక తోడ్పాటును అందించింది. ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ చేతులుగా విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా బొలిశెట్టి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పీ4 పథకాన్ని అమలు చేయాలని పలు ప్రణాళికలు రచిస్తుందని అందుకు పేదవారిని ప్రతి ఒక్కరు ఆదుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ కలిగిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు కూటమి నాయకులు హాజరయ్యారు.

# ఐదుగురు కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు?

– గ్రామాల్లో సమస్యలు లేకుండా చూడాలి

: డిఎల్‌డిఓ రాజు

**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్:** గ్రామాల్లోని సమస్యలు తలెత్తకుండా చూడాలని అభివృద్ధి పనులపై దృష్టి పెట్టాలని డిఎల్‌డి ఓ, ఇన్ చార్జ్ డిఎల్పిఓ ఎం. రాజు తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద ఏజెన్సీ మండలాల్లోని పంచాయతీ కార్యదర్శులతో మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ గ్రామాల్లోని సమస్యలు తలెత్తకుండా చూడాలని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. సమావేశానికి ఆలస్యంగా వచ్చిన ఐదుగురికి షోకాజ్ నోటీసులు ఇచ్చి నట్లు సమాచారం.

ఈ సమావేశంలో ఏజెన్సీ మండలాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు.

# సమరయోధులు,జాతీయ నాయకులను స్ఫూర్తిగా తీసుకోవాలి

– శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్



**చింతలపూడి,మేజర్ న్యూస్:** మండలంలోని సీతానగరం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు స్వతంత్ర సమరయోధులు, జాతీయ నాయకుల విగ్రహాలను శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ ఆవిష్కరించారు.ఈ సందర్భాంగా శాసన సభ్యులు మాట్లా డుతూ విద్యార్థులందరు క్రమశిక్షణ, సమయపాలన, విధేయత కలిగి ఉండాలని,స్వాతంత్ర సమరయోధులను,జాతీయ నాయకులను స్ఫూర్తిగా తీసుకోవాలని,తల్లి తండ్రులను, ఉపాధ్యాయులను గౌరవించాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో చింతలపూడి మండల,పట్టణ కూటమి నాయకులు, కార్యకర్తలు, మండల విద్యా శాఖధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సొసైటీ చైర్మన్ కలవకొలనుకు శుభాకాంక్షలు తెలిపిన రైతు నేత కూనపరెడ్డి



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని యర్రంశెట్టి వారి పాలెం గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్, నియోజకవర్గ రైతు ఉద్యమ నాయకులు కూనపురెడ్డి వీర వెంకట విజయ రంగారావు సీతారామపురం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం త్రిసభ్య కమిటీ చైర్మన్‌గా ఐదవ సారి నియమితులైన సందర్భంగా మంగళవారం సీతారాంపురంలోని తాతాజీ నివాసంలో కలిసిపుష్ప గుచ్చాల అందించి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో నాలుగు సార్లు ఈ పదవి చేపట్టి సొసైటీ పరిధిలోని రైతులకు ఎన్నో సేవలందించారని ఆయన అన్నారు. రైతు బాంధవుడుగా అనేక సేవలు అందించి ప్రజా మన్నన పొందిన ప్రముఖ వ్యాపారవేత్త కలవకొలను తాతాజీ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు నధిరోహించాలని, రైతులకు మరిన్ని సేవలందించాలని కూనపు రెడ్డి వీర వెంకట విజయ రంగారావు ఆకాంక్షించారు.

# యోగాసన పోటీల్లో బంగారు పతకాలు సాధించిన హీల్ బాల,బాలికలు



**ఆగిరిపల్లి, మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రమైన ఏలూరు ప్రేమాలయం వృద్ధాశ్రమంలో ఈ నెల 10వ తేదీన జరిగిన జిల్లా స్థాయి యోగాసనా పోటీల్లో మండలంలోని తోటపల్లి హీల్ స్కూలుకు చెందిన బాల బాలికలు అన్ని విభాగాల్లో ప్రతిభ కనపరచి బంగారు పతకాలు సాధించారని హీల్ స్కూల్ ప్రిన్సిపల్ వై.లతాచౌదరి తెలిపారు.మంగళవారం ప్రిన్సిపల్ మాట్లాడుతూ సంప్రదాయ యోగాసనాల లో కార్తీక్ కవితలు బంగారు పతకాలు సాధించగా, ఫార్వర్డ్ బెండ్ విభాగంలో గీతాంజలి మరియు కార్తీకులు బంగారు పతకాలు సాధించారనీ, జూనియర్ లెగ్ బ్యాలెన్స్ విభాగంలో కవిత బంగారు పతకం సాధించగా జూనియర్ ఫార్వర్డ్ యోగ విభాగంలో శ్రీసాహితీ ,సాయి ప్రసన్నలు బంగారు పతకం సాధించారన్నారు. అలాగే సబ్ జూనియర్ ట్రెడిషనల్ యోగవిభాగంలో శ్రావణి బంగారు పతకం సాధించగా సబ్ జూనియర్ ఫార్వర్డ్ బెండ్ విభాగంలో జయంతి మరియు అభిలు బంగారు పతకాలు సాధించారనీ, సబ్ జూనియర్ బ్యాక్వర్డ్ బెండ్ విభాగంలో ప్రియాంక, సురేంద్రబాబులు బంగారు పతకాలు సాధించారని,సబ్ జూనియర్ ట్విస్టింగ్ బాడీ విభాగంలో లాస్య బంగారు పథకం సాధించిందన్నారు. సబ్ జూనియర్ రిథమిక్ యోగ విభాగంలో కాత్యాయిని ,ప్రియాంకలు బంగారు పతకం సాధించగా,జూనియర్ ట్రెడిషనల్ యోగ విభాగంలో మోక్షజ్ఞ రజిత పతకం సాధించిందని సబ్ జూనియర్ ఫార్వర్డ్ బెండ్ విభాగంలో కాత్యాయని రజిత పథకం సాధించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హీల్ సీఈవో కూరపాటి అజయ్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ మిక్కిలినేని హరీష్, యోగ కోచ్ గోపి తదితరులు పతకాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు.

# నులిపురుగుల నివారణతో సంపూర్ణ ఆరోగ్యం





**– జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి**

**ఏలూరు,మేజర్ న్యూస్:** నులిపురుగుల నివారణతోనే చిన్నారులు ఆరోగ్యం పొందుతారని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి పేర్కొన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం ఏలూరులో విద్యార్థిని,విద్యార్థులకు జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి నులిపురుగుల నివారణ ఆల్బెండజోల్ మాత్రలను వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ మంగళవారం మాత్రలు తీసుకోని వారికి ఈ నెల 18వ తేదీన మాఫ్అప్ కార్యక్రమం ద్వారా మాత్రలు ఇవ్వనున్నట్లు తెలిపారు. విద్యార్థులు శారీరక మానసిక ఎదుగుదలకు అడ్డంకిగా మారిన నులిపురుగులకు నివారణ ఒక్కటే మార్గమని అన్నారు. పిల్లల కడుపులో నులిపురుగులు చేరి రక్తహీనత, ఆకలి మందగించడం, బరువు తగ్గటం వంటి సమస్యలు ఉత్పన్నం అవుతాయని అన్నారు. ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవడంతో కడుపులో నులిపురుగులు నశించిపోయి ఆరోగ్యవంతమైన జీవనానికి దోహద పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.పి.జె. అమృతం, డిసిహెచ్ఎస్ డా.పాల్ సతీష్, ఎన్టీఆర్ వైద్య సేవ డిసి డి.రాజీవ్,సర్వ శిక్ష అభియాన్ ఏపిసి డా.కె.పంకజ్ కుమార్, జిల్లా ఐసిడియస్ అధికారి పి.శారద,పివో కె.నరేంద్ర కృష్ణ,నోడల్ ఆఫీసరు వి.వేణు,ప్రోగ్రాం ఆఫీసరు డా.శిరీష,సిడిపివో ఏ.సత్యవతి,తదితరులు పాల్గొన్నారు.

# భారతీయుల పండుగ హర్ ఘర్ తిరంగా : విప్ బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** ఎందరో స్వాతంత్ర సమరయోధుల త్యాగఫలం భారత దేశ స్వతంత్రాన్ని నేడు మనము అనుభవిస్తున్నామని, భారతదేశ పౌరులుగా మన దేశ పరిరక్షణ మన బాధ్యత అని రాష్ట్ర విప్,శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఎన్.డి.ఏ కూటమి నాయకులు కార్యకర్తలు వీర మహిళలతో ప్రజలతో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో తిరంగా భారీ బైక్ ర్యాలీ పాల్గొన్నారు ఈ ర్యాలీను హౌసింగ్ బోర్డ్ ఎస్ వి రంగారావు విగ్రహం నుండి పోలీస్ ఐలాండ్ మోడరన్ కేఫ్ వరకు జాతీయ జెండాలతో బైక్ ర్యాలీ ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయలని పిలుపు నిచ్చారు. మన దేశ ఐక్యతను కాపాడుకునేందుకు ప్రతి ఒక్క పౌరుడు తమతమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురు వేయాలని ఆయన కోరారు. తద్వారా భారత జాతి ఐక్యతను చాటి చెప్పిన వారు అవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు,కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్మశానం మధ్యలో రోడ్డు వేయడమేమిటి?





**– డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు సమస్య పరిష్కరించాలి**
**– మాజీ ఎమ్మెల్యే దిగుపాటి రాజగోపాల్**

**ఉండి,మేజర్ న్యూస్ :** ఉండి మండలం పాములపరు గ్రామంలోని దళిత స్మశాన వాటికలో రోడ్డు నిర్మాణాన్ని తాము పూర్తిగా ఖండిస్తున్నామని కెవిపిఎస్ రాష్ట్ర నాయకుడు, పాలకొల్లు మాజీ ఎమ్మెల్యే దిగుపాటి రాజగోపాల్ అన్నారు. మంగళవారం పాములపర్రు గ్రామంలోని వివాదాస్పద దళిత స్మశాన వాటికను ఆయన స్వయంగా పరిశీలించారు. అనంతరం అక్కడ దళితులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని కెవిపిఎస్ బడుగు బలహీన వర్గాల కోసం పనిచేస్తుందని ఆయన అన్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఇక్కడ దళితులు ఆ స్మశాన వాటికను వినియోగించుకోవడం జరుగుతుందని కొంతమంది స్వార్థం కోసం స్మశానంలో రోడ్డు వేయడం మంచి పద్ధతి కాదని ఆయన అన్నారు. స్థానిక ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. రాజ్యాంగం ప్రకారం దళితులకు స్మశాన వాటికను కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని అటువంటి ప్రభుత్వ పెద్దలు దళిత స్మశాన వాటికలో కొంతమంది స్వప్రయోజనం కోసం రోడ్డు నిర్మించడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. రాజ్యాంగం ప్రకారం దళితులకు కల్పించిన హక్కులను కాపాడవలసిన బాధ్యత అధికారులపై ఉందని అధికారులు రాజకీయ ఒత్తిడికి తలొగ్గి దళితులకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోబోమని పాములపర్రు సమస్య మరొక గరగపర్రులా మారకుండా చూడవలసిన బాధ్యత అధికారులపైనే ఉందని ఆయన అన్నారు. పాములపర్రు దళితులకు స్మశాన వాటిక విషయంలో న్యాయం జరగకపోతే ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని అందుకు బాధ్యత అధికారులు వహించవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు. రాజ్యాంగంలో దళితులకు ఇచ్చిన హక్కులను కాలరాసిన ఏ ప్రభుత్వాలు బ్రతికి బట్ట కట్టలేదని ఆయన అన్నారు. డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు అన్ని వర్గాలను కలిపి ఒక కార్యక్రమం ఏర్పాటు చేసి న్యాయం చేయాలని ఆయన కోరారు. పాములపర్రు దళిత స్మశాన వాటికతో పక్క గ్రామ రైతులకు ఏం పని అని ఆయన నిలదీశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.క్రాంతి బాబు, దానం విద్యాసాగర్,పరదేశి, బాబి, తదితరులతోపాటు స్థానిక దళితులు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో నులి పురుగుల నివారణ కార్యక్రమం



**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :**పెనుమంట్ర మండలంలోని మార్టేరు సెక్టర్ పరిధిలో అంగన్వాడి కేంద్రాల్లో మంగళవారంనులి పురుగుల నివారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ అధికారి అంగర కృష్ణకుమారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది పిల్లలను నులిపురుగులు వేధిస్తున్నాయి. దాంతో శరీరిక, మానసిక ఎదుగుదల దెబ్బతింటుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రతి సంవత్సరం ఆగస్టు 10 నుండి 12 వరకు జాతీయ నులిపురుగుల దినోత్సవ కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. వైద్యులు తెలిపిన వివరాల ప్రకారం నులిపురుగుల వల్ల కడుపులో నొప్పి, విరేచనాలు, వాంతులు, బరువు తగ్గడం, రక్తహీనత వంటి సమస్యలు వస్తాయని, ముఖ్యంగా పేద, గ్రామీణ ప్రాంతాల్లో నివసించే పిల్లల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుందనిఅన్నారు. అపరి శుభ్రమైన ఆహారం, కలుషిత నీరు, పారిశుధ్య లోపం వల్ల ఈ పురుగులు వ్యాపిస్తాయని తెలిపారు. ప్రభుత్వం ప్రతి ఆరు నెలలకు ఒకసారి నులిపురుగుల నివారణ ఆల్బెండజోల్ మాత్రలు ఉచితంగా అందిస్తుంది. ఈ మాత్రల ప్రాధాన్యతను తల్లిదండ్రులు వివరించారు. వైద్యులు సూచించారు. చేతులు కడుక్కోవడం, మరిగించిన నీరు తాగడం, ఆహారాన్ని శుభ్రంగా ఉంచుకోవడం, బహిరంగ మలవిసర్జన నివారించడం వంటి అలవాట్లు పాటిస్తే నులిపురుగుల సమస్య తగ్గుతుందని ఆమె అన్నారు. పెనుమంట్ర ప్రాజెక్ట్ పరిధిలోని అన్ని కేంద్రాల్లోనూ ఈరోజు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## పేకాటపై స్థావరంపై పోలీసులు దాడి :8 మంది అరెస్ట్



**కైకలూరు, మేజర్న్యూస్ :** కైకలూరు టౌన్ ఇన్స్పెక్టర్ కృష్ణ సూచనల మేరకు, టౌన్ ఎస్ఐ ఆర్. శ్రీనివాస్ సిబ్బందితో కలిసి వింజరంలాకుల సాలిపేట ప్రాంతంలో ఆకస్మిక దాడి నిర్వహించారు. దాడి సమయంలో పేకాట ఆడుతున్న 8 మందిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి రూ.10,300 నగదు, 52 పేకాట ముక్కలు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా టౌన్ ఎస్ఐ ఆర్. శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల ఆర్థిక అవసరాలకు విఘాతం కలిగించే పేకాట, కోడిపందాలు వంటి అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొన్నవారి పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాము. ఎవరైనా ఇటువంటి కార్యకలాపాలు గమనించిన పక్షంలో, దయచేసి డయల్ 112 లేదా కైకలూరు టౌన్ పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వండి. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని తెలిపారు.

## వ్యవసాయ శాఖ ఏడిఏగా ప్రసాద్



**నర్సాపురం, మేజర్ న్యూస్ :** వ్యవసాయ శాఖ ఏడిఏగా పివివియన్ యస్ పి ప్రసాద్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా నిడదవోలు బయోలాజికల్ కంట్రోల్ లేబరేటరీ నుండి ఆయన నర్సాపురం వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ పని చేసిన ఈ అనిల్ కుమార్ బదిలీపై ఏలూరు సహాయ వ్యవసాయ సంచాల కులుగా బదిలీ అయ్యారు. బాధ్యతలు స్వీకరించిన ప్రసాద్కు కార్యాలయ సిబ్బంది స్వాగతం పలుకారు.

# నులిపురుగుల నివారణ మాత్రలతో రక్తహీనతకు దూరం





**– పిల్లలు,విద్యార్థులకు జిల్లా కలెక్టర్ నాగరాణి సూచన**

**భీమవరం,మేజర్ న్యూస్ :** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా చిన్నఅమిరం జిల్లా పరిషత్ హైస్కూల్లో మంగళవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు స్వయంగా నులిపురుగుల నివారణ మాత్రలను వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ నులిపురుగులు ప్రమాదకరమని వీటివల్ల రక్తహీనతతో పాటు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని అన్నారు. నులిపురుగుల నియంత్రణ చాలా కీలకమైన అంశం అని ఆమె అన్నారు. ఒకటి నుండి 19 సంవత్సరాల వయస్సులోపు కలిగిన పిల్లలందరూ తప్పనిసరిగా నులిపురుగుల నివారణ మాత్రలు వేసుకోని ఆరోగ్యంగా ఉండాలన్నారు. జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమం సంవత్సరములో రెండుసార్లు ఫిబ్రవరి, ఆగస్టు మాసాల్లో ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. 19 సంవత్సరాలలోపు పిల్లలు ఎక్కువగా రక్తహీనతతో బాధపడుతున్నట్లు ప్రభుత్వం గుర్తించిందని అన్నారు. ఐరన్ శాతం ఎక్కువగా ఉండే ఆకుకూరలు, వేరుసెనగ, నువ్వులు ఉండలు వంటి వాటితో పాటు,ఇంటిలో అమ్మ తయారుచేసిన పదార్థాలను మాత్రమే తీసుకోవాలన్నారు. ఈ మాత్రలను 1 – 5 సంవత్సరాల్లోపు గల పిల్లలకు అంగన్వాడి కేంద్రాల్లో, 6 – 19 వయసు గల పిల్లలకు, కిశోర బాలలకు పాఠశాలలు, కళాశాలలో అందజేయడం జరుగుతుంది అన్నారు. వీటిని అరికట్టేందుకు నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ 400 మి.గ్రా మాత్రలను తప్పనిసరిగా వేసుకోవాలన్నారు. దీనివలన రక్తహీనతను నివారించి పోషకాలను పెంపొందిస్తాయని అన్నారు. జిల్లాలో 1,621 అంగన్వాడీలోని 57,155 మంది పిల్లలకు, 2,294 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 1-10 తరగతి చదువుతున్న 2,41,558 మంది పిల్లలకు, 143 ప్రభుత్వ, ప్రైవేటు ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాలల్లో చదువుతున్న 52,334 మందికి,బయట బయట పిల్లలు 455 మందికి మొత్తం 3,51,502 మంది పిల్లలకు నులి పురుగుల నివారణ మాత్రలను అందించాలనే లక్ష్యంగా ఆగస్టు 12న కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, ఏ కారణం చేతనైనా ఆగస్టు 12వ తేదీన డీవార్మింగ్ మాత్రలు వేయని పిల్లలకు ఆగస్టు 20వ తేదీన జరిగే మాప్ – అప్ రోజున వేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ జి.గీతా బాయి, డీఈవో ఇ.నారాయణ, ఆర్.బి.ఎస్.కే స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ నాగలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి.అనురాధ,ఆర్.బి.ఎస్.కే పి.ఓ డాక్టరు ఎంవివిఎన్ రాజేష్,జిల్లా ఎపిడెమియోలజిస్ట్ డాక్టర్ జి.సుభాష్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఏ.అరుణ రాణి,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ ప్రజల ఐక్యత చాటేదే తిరంగ యాత్ర

**– బిజెపి జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాద్**




**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** భారతదేశ ప్రజల ఐక్యతను ప్రపంచ దేశాలకు సాటి చెప్పేది హర్ ఘర్ తెరంగ్ యాత్ర అని బిజెపి జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం జీలుగుమిల్లిలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులు కూటమి నాయకులు గ్రామస్తులు తో కలిసి జాతీయ జెండాలతో తిరంగా యాత్రను అంబేద్కర్ విగ్రహం వరకు చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాద్ జిల్లా నాయకులు కొండపల్లి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఉగ్రముకలు పెహల్గామ్ లో ప్రవేశించి హిందువులపై దాడి చేసిన సంఘటన తీవ్ర బాధాకరమని అన్నారు. ఆ దాడికి ప్రతిదాడిగా మోదీ నాయకత్వంలో ఆపరేషన్స్ సింధూర్ నిర్వహించి పాకిస్థాన్ కు తగిన బుద్ధి చెప్పామని పేర్కొన్నారు. భారతదేశమంతా ఐక్యతతో ఉందని సాటి చెప్పేందుకే హర్ ఘర్ తిరంగ్ యాత్ర కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రతి పౌరుడు ఈ యాత్రలో పాల్గొని ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేద్దం అంటూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రేపాక గోపాలరావు, కోరుకొండ సూరిబాబు, కేతిరెడ్డి నెహ్రూ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు, భీమిరెడ్డి ప్రసాద్ రెడ్డి,బుగ్గల శివరాం,నల్లమోతుల ఉడ శ్రీనివాస్, సుబ్రహ్మణ్యం,కళాశాల లెక్చరర్స్ విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మద్దిపాటిని కలిసిన సొసైటీ ఛైర్మన్‌లు

**– రైతులకు మేలు చేసే విధంగా సమర్థ పాలన అందించాలని సూచన**



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** నియోజకవర్గంలోని నాలుగు మండలాల,సొసైటీ ఛైర్మన్లు, మర్యాదపూర్వకంగా శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజును కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా వెంకటరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మీపై ఎంతో నమ్మకంతో సొసైటీ ఛైర్మన్‌గా మిమ్మల్ని నియమించిందని దానికి అనుగుణంగా రైతాంగానికి మేలు చేసే విధంగా ప్రభుత్వానికి మన నియోజకవర్గానికి మీ మీ సొసైటీలకు మంచి పేరు తెచ్చే విధంగా మీ పరిపాలన ఉండాలని ఒక సమర్థవంతమైన పాలన అందించి మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన ఆకాంక్షించారు. మండలంలోని సొసైటీ ఛైర్మన్ లు వెంకటేశ్వర స్వామి వారి ప్రసాదం అందించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి ఛైర్మన్ యద్దనపూడి బ్రహ్మరాజు, మండల పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ, ద్వారకాతిరుమల సొసైటీ ఛైర్మన్ పోలిన శ్రీను, దేవరపల్లి మండల పార్టీ అధ్యక్షులు ఆంద్రు అనిల్, మండల పార్టీ నాయకులు, గన్నమని హరికృష్ణ,తిరుమల పాలెం సొసైటీ ఛైర్మన్ మాసిరెడ్డి హరిబాబు, గుండుగోలనుకుంట సొసైటీ ఛైర్మన్ అద్దంకి రామచంద్ర శేఖర్, రామన్నగూడెం సొసైటీ ఛైర్మన్ బొబ్బా రాము,గుణ్ణంపల్లి సొసైటీ ఛైర్మన్ అక్కిసెట్టి సుధాకర్, జి కొత్తపల్లి సొసైటీ ఛైర్మన్ రేగంటి రాంబాబు,నాలుగు మండలాల సొసైటీ ఛైర్మన్ లు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణకు మాత్రలు పంపిణీ



**ద్వారకా తిరుమల,మేజర్ న్యూస్:** అంతర్జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవ సందర్భంగా మండలంలోని గుండుగొలను కుంట గ్రామంలో నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం మంగళవారం ఉదయం స్థానిక అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించారు. పిల్లలు,కిషోరీలు బాల బాలికలు నులిపురుగుల వల్ల పోషకాహర లోపం,రక్తహీనత,నీరసం,శారీరక, మానసిక ఎదుగుదల లోపం వంటి సమస్యలు ఎదుర్కొంటున్నారని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ సజ్జన్ పేర్కొన్నారు. ఆల్బెండజోల్ మాత్రలు ద్వారా ఈ సమస్యను సులభంగా నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు కే ధనలక్ష్మి,ఓ రాజేశ్వరి,అంగన్వాడీ టీచర్ అనంతలక్ష్మి,పుణ్యవతి,అంగన్వాడీ హెల్పర్ మంగ, పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పై అవినీతి ఆరోపణలను ఖండిస్తున్నాం

**– ఆదివాసీ సంక్షేమ పరిషత్ నేతల వెల్లడి**



**వేలేరుపాడు, మేజర్ న్యూస్ :** పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పై చేస్తున్న అవినీతి ఆరోపణలను ఖండిస్తున్నామని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు మిరియాల శ్రీనివాస్, రాష్ట్ర అడ్వైజర్ పైదా రమేష్ అన్నారు.మంగళ వారం జీఎస్పి సంఘం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ పోలవరం నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని,పోలవరం నిర్వాసితులకు పెండింగ్ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అందించిన ఘనత ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కృషి ఫలితమేన న్నారు.మారుమూల గిరిజన గ్రామాల్లో సిసి రోడ్లు,తాగు నీటి పథకాలు,డ్రెయిన్ ల నిర్మాణం,నిరుపేద రోగులకు సీఎం సహాయనిధి ద్వారా సకాలంలో చెక్కులు అందించడం జీర్ణించుకోలే ని కొంతమంది గిరిజన వ్యక్తులు కావాలని ఎమ్మెల్యే పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు కుడియం శివరాజు,కుంజా బొజ్జి,బంధం ప్రసాద్,తెల్లం వెంకట్,వెంకట కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు శక్తి యాప్ డౌన్లోడ్ చేపించండి

**మహిళా పోలీసులను ఆదేశించిన ఎస్సై క్రాంతి కుమార్**



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:**మండలంలోని ప్రతి మహిళకు శక్తి యాప్ డౌన్లోడ్ చేసే బాధ్యత మహిళా పోలీసులు తప్పనిసరిగా తీసుకోవాలని ఇన్స్పెక్టర్ వి. కాంత్ కుమార్ ఆదేశించారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో మహిళా పోలీసులకు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల్లో ఉన్న గ్రామాలలో పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో జరిగే ప్రతి సమాచారాన్ని స్థానిక పోలీస్ స్టేషన్ కు ఎప్పటికప్పుడు తెలియజేయాలని ఆదేశించారు. శాంతి భద్రతల విషయంలో మహిళా పోలీసులు నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. గ్రామాలలో ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలు చేపట్టాలని అన్నారు. మహిళల రక్షణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన శక్తి యాప్ పై అవగాహన కల్పించి ఫోన్లో డౌన్లోడ్ చేసే బాధ్యత చేపట్టాలని అన్నారు. గ్రామాలలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ముందస్తు సమాచారం ఇవ్వాలని నిత్యం గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి వారికి రక్షణ కల్పించాలని జి ఎం ఎస్ కె కు సమాచారం తెలియపరచాలని ఆదేశించారు. వీరితోపాటు హెడ్ కానిస్టేబుల్ రాధాకృష్ణ స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి యోగాసనా పోటీల్లో బంగారు పతకాలు సాధించిన హీల్ బాల, బాలికలు



ఆగిరిపల్లి, మేజర్ న్యూస్: జిల్లా కేంద్రమైన ఏలూరు ప్రేమాలయం వృద్ధాశ్రమంలో ఈ నెల 10వ తేదీన జరిగిన జిల్లా స్థాయి యోగాసనా పోటీల్లో మండలంలోని తోటపల్లి హీల్ స్కూలుకు చెందిన బాల బాలికలు అన్ని విభాగాల్లో ప్రతిభ కనపరచి బంగారు పతకాలు సాధించారని హీల్ స్కూల్ ప్రిన్సిపల్ వై. లతాచౌదరి తెలిపారు.మంగళవారం ప్రిన్సిపల్ మాట్లాడుతూ సంప్రదాయ యోగాసనాలలో కార్తీక్ మరియు కవితలు బంగారు పతకాలు సాధించగా, ఫార్వర్డ్ బెండ్ విభాగంలో గీతాంజలి మరియు కార్తీకులు బంగారు పతకాలు సాధించారనీ, జూనియర్ లెగ్ బ్యాలెన్స్ విభాగంలో కవిత బంగారు పతకం సాధించగా జూనియర్ ఫార్వర్డ్ యోగ విభాగంలో శ్రీసాహితీ మరియు సాయి ప్రసన్నలు బంగారు పతకం సాధించారన్నారు. అలాగే సబ్ జూనియర్ ట్రెడిషనల్ యోగవిభాగంలో శ్రావణి బంగారు పతకం సాధించగా సబ్ జూనియర్ ఫార్వర్డ్ బెండ్ విభాగంలో జయంతి మరియు అఖీలు బంగారు పతకాలు సాధించారనీ, సబ్ జూనియర్ బ్యాక్వర్డ్ బెండ్ విభాగంలో ప్రియాంక మరియు సురేంద్రబాబులు బంగారు పతకాలు సాధించారని,సబ్ జూనియర్ ట్విస్టింగ్ బాడీ విభాగంలో లాస్య బంగారు పథకం సాధించిందన్నారు. సబ్ జూనియర్ రిథమిక్ యోగ విభాగంలో కాత్యాయిని మరియు ప్రియాంకలు బంగారు పతకం సాధించగా, జూనియర్ ట్రెడిషనల్ యోగ విభాగంలో మోక్షజ్ఞ రజిత పతకం సాధించిందని సబ్ జూనియర్ ఫార్వర్డ్ బెండ్ విభాగంలో కాత్యాయని రజిత పథకం సాధించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హీల్ సీఈవో కూరపాటి అజయ్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ మిక్కిలినేని హరీష్, యోగ కోచ్ గోపి తదితరులు పతకాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు.

## మానూరు పాఠశాలలో నులిపురుగుల నివారణ దినోత్సవం



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు రూరల్ మండలం మానూరు ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు తేర ప్రసాద్ ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయిని తాలాడ అరుణ పర్యవేక్షణలో ఆశా వర్కర్ మిరియమ్మ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఆల్బండ్ జోల్ -400ఎంజి మాత్రలు వేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తేర ప్రసాద్ 27 మంది విద్యార్థిని విద్యార్థులకు హ్యాండ్ వాష్ గురించి,దాని ఫలితాల గురించి వివరించారు.అనంతరం విద్యార్థులకు ఐరన్ టాబ్లెట్స్,పోలిక్ యాసిడ్ టాబ్లెట్స్ పంపిణీ చేశారు.

## ఘనంగా జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం



**ఆగిరిపల్లి, మేజర్ న్యూస్:** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధి అడివినెక్కలం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆగిరిపల్లి ప్రభుత్వ వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ జగన్మోహన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా డాక్టర్ జగన్మోహన్ మాట్లాడుతూ ఆల్బెండజోలం టాబ్లెట్లను విద్యార్థినీ విద్యార్థులకు పంపిణీ చేసి, నులిపురుగుల నివారణ కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది,విద్యార్థినీ,విద్యార్థులు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం విక్రయిస్తున్న మహిళ అరెస్ట్



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** మండలంలోని పి. రాజవరం గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న మహిళను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశామని ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీనుబాబు ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శ్రీను బాబు తెలిపిన వివరాల ప్రకారం సామాజిక మాధ్యమాలలో వచ్చిన వార్త కథనాల ఆధారంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జంగారెడ్డిగూడెం సర్కిల్ పరిధిలో గల , జీలుగుమిల్లి మండలం పాలచర్ల రాజవరం గ్రామంలో దాడులు నిర్వహించగా అక్రమంగా మద్యం విక్రయాలు చేస్తున్న ఒక మహిళను అదుపులోనికి తీసుకుని ఆమె వద్ద నుంచి 11 మద్యం సీసాలను స్వాధీనం పరుచుకొని కేసు నమోదు చేసినామని తెలిపారు. గ్రామంలో అక్రమ మద్యం అమ్మకములు జరగకుండా నిరంతర నిఘా ఏర్పాటు చేసినామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ దాడులలో ఎస్ ఐ ఎస్ ఎన్ ఎస్ సుబ్రమణ్యం సిబ్బంది పాల్గొన్నారు.

# బివిఆర్ కళా కేంద్రం, ఆఫీసర్స్ క్లబ్ కూల్చి వేసిన అధికారులు





**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్:** తాడేపల్లిగూడెం ప్రధాన రహదారి కే ఎన్ రోడ్డుపై గల 64 సంవత్సరాలు చరిత్ర కలిగిన బివిఆర్ కళా కేంద్రం, ఆఫీసర్స్ క్లబ్ ను కూల్చి వేసిన అధికారులు. కళలకు కణాచి గా ఉన్న బివిఆర్ కళా కేంద్రాన్ని కూల్చి వేయడం తగదని ప్రజా సంఘాలు కళాకారులు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా వారి మొర ఆలకించలేదంటూ పలువురు కళాకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులకు, రాజకీయ నాయకులకు అందరికీ వినతలు విన్నవించుకున్నప్పటికిని తమ గోడు పట్టించుకోలేదంటూ కళాకారులు వాపోయారు. ఎటువంటి అసాంఘిక చర్యలకు తావివ్వకుండా భారీగా మోహరించిన పోలీసులు, పురపాలక సంఘ అధికారులు, ఫైర్ సిబ్బంది ఎస్ఐ లు సీఐలు మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు. ఆర్డీవో గారి ఆదేశానుసారం కోర్టువారి కి రాజమార్గం ఏర్పాటు చేయడానికి ఇక్కడ ఉన్న నిర్మాణాలను తొలగిస్తున్నామని పురపాలక సంఘ కమిషనర్ ఏసుబాబు తెలియజేశారు. కోర్టు ప్రాంగణానికి రద్దీ పెరిగిన కారణంగా, వాహనాలకు పార్కింగ్ సౌకర్యం లేకపోవడం, కక్షిదారులు విశ్రాంతి భవనాలు లేకపోవడం కోర్టు వారు హైకోర్టును ఆశ్రయించడంతో హైకోర్టు ఉత్తర్వుల మేరకు ఆ ప్రాంగణాన్ని ఖాళీ చేయించి ఈ స్థలాన్ని మండల రెవెన్యూ అధికారులకు అప్పగిస్తామని తాడేపల్లిగూడెం మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు తెలియజేశారు. ఈ క్రమంలో సుమారు 200 మంది ప్రభుత్వ అధికారులు పోలీసులు ఉన్నతాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# 'సూర్య' వార్తకు స్పందన

**- పిచ్చి మొక్కలను తొలగించిన అధికారులు**





**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్ :** బుట్టాయిగూడెంలోని వ్యవసాయ శాఖ కార్యాలయం ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు. పచ్చని మొక్కలు కాదు- పిచ్చి మొక్కలు అనే వార్త సోమవారం సూర్య పత్రికలో ప్రచురితమైన విషయం పాఠకులకు విధేయతమే. ఈ వార్తకు స్పందించిన అధికారులు మంగళవారం పిచ్చి మొక్కలను తొలగించారు. కార్యాలయ ఆవరణ చుట్టూ పిచ్చి మొక్కలను చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రపరచటంతో పనిచేస్తున్న ప్రభుత్వ కార్యాలయంల ఉందని పలువురు చెబుతున్నారు. అస్తవ్యస్తంగా ఉన్న దానిని శుభ్రంగా చేసేలా చేయించినందుకు సూర్యకి కృతజ్ఞతలు తెలియజేశారు.

# జుత్తుగలో పొలం పిలుస్తోంది

**- పిఎం ఫసల్ బీమా యోజన ద్వారా పంటల బీమా తప్పనిసరి**



**పెనుమంత్ర,మేజర్ న్యూస్ :** జుత్తుగ గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని బి.దేవి స్వరూప మాట్లాడుతూ రైతులు ముఖ్యంగా ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం ద్వారా పంటల భీమా తప్పనిసరిగా చేయించుకోవాలని తెలిపారు అలాగే అన్నదాత సుఖీభవ పథకంలో ఇంకా ఎవరికైనా అమౌంట్ పడలేనటువంటివారు ఎవరైనా ఉన్నట్లయితే మండల వ్యవసాయాధికారి కార్యాలయాన్ని గాని దగ్గరలో ఉన్న రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి మీ సమస్యను పరిష్కరించుకోవాలని తెలియజేశారు.

## శక్తి పోలీస్ టీమ్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎస్పీ అద్నాన్ నయీమ్



**నరసాపురం,మేజర్న్యూస్ :**మహిళలకు సత్వర న్యాయం అందించాలన్న లక్ష్యంతో ప్రయోగాత్మకంగా నర్సాపురంలో శక్తి పోలీస్ టీమ్ ను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి అన్నారు. మంగళవారం పట్టణంలో పోలీస్ స్టేషన్ ను ఆయన ప్రారంభించారు.ఎస్పీ మాట్లాడుతూఈ స్టేషన్ సత్ఫలితాలు ఇస్తే జిల్లాలో మరికొన్ని సర్కిళ్లలో కూడా ఈ తరహా స్టేషన్లను ఏర్పాటు చేస్తామని అన్నారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు మొబైల్ టీమ్లు ఏర్పాటు చేసినట్లు, త్వరలో అన్ని స్టేషన్లలో సిబ్బంది కొరతను భర్తీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ భీమారావు, డీఎస్పీ డాక్టర్ శ్రీ వేదా తదితరులు పాల్గొన్నారు.

## స్కూలు విద్యార్థులకు నోట్ బుక్స్,పెన్నులు,బిస్కెట్లు పంపిణీ



**వీరవాసరం,మేజర్ న్యూస్ :** ముస్లిం వీధిలోని ఎలిమెంటరీ స్కూలు విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు,బిస్కెట్లు వీరవాసరం కాపు సర్వీస్ క్లబ్,వనిత క్లబ్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. వీరవాసరంలో 6 ఎలిమెంటరీ స్కూల్ లోని విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేసినట్లు క్లబ్ అధ్యక్షుడు గుండా రామకృష్ణ తెలిపారు. ఆగస్టు 15 సందర్భం గా హై స్కూల్లో వ్యాసరచన పోటీలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వనిత క్లబ్ అధ్యక్షురాలు బి లక్ష్మీ కళ్యాణి, సభ్యులు కుంచె వేణు, అనిశెట్టి అన్నపూర్ణ, బృందావనం నాగేంద్ర పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట

## – ట్రాక్టర్ నడిపిన ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ



**తణుకు,మేజర్ న్యూస్ :** రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేసినట్లు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ చెప్పారు. రైతు సంబరాల్లో భాగంగా దాదాపు 200 పైగా ట్రాక్టర్లు ర్యాలీగా చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతా పూర్వకంగా అభినందనలు తెలియజేస్తూ మంగళవారం తణుకులో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఎమ్మెల్యే రాధాకృష్ణ స్వయంగా ట్రాక్టర్ డ్రైవింగ్ చేస్తూ స్థానిక ఎన్టీఆర్ పార్కు నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ మున్సిపల్ కార్యాలయం, ఎన్ఎస్సీ బోస్ రోడ్డు, వేల్పూరు రోడ్డు, రైల్వేస్టేషన్ రోడ్డు, ఆపిల్ ఆసుపత్రి, రాష్ట్రపతిరోడ్డు, వెంకటేశ్వర థియేటర్ సెంటర్ మీదుగా నరేంద్ర సెంటర్‌కు చేరుకుంది. అక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఎమ్మెల్యే రాధాకృష్ణ మాట్లాడారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా చంద్రబాబునాయుడు రైతులకు ఇచ్చిన సుఖీభవ పథకంలో తణుకు నియోజకవర్గంలోని 16,500 మంది రైతులకు రూ.11.50 కోట్లు వారి ఖాతాల్లో రూ.7 వేలు చొప్పు జమ చేసినట్లు చెప్పారు.గత వైసీపీ ప్రభుత్వం బకాయిలు పెట్టి వెళ్లిపోయిన రూ.1600 కోట్లు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చెల్లించినట్లు తెలిపారు. గత అయిదేళ్ల కాలంలో సాగునీటి వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. ఒక క్రమ పద్ధతిలో రైతులకు ఇబ్బందులకు రానీయకుండా నీటి సంఘాలను నియమించుకున్నట్లు తెలిపారు. కాలువల్లో, డ్రైనేజీల్లో పేరుకుపోయిన తూడు తొలగించిచడానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సార్వా, దాళ్వాలో రైతులకు ఇబ్బందులు రాకుండా వారికి ఇష్టమైన చోట ధాన్యం విక్రయించుకునే వెసులుబాటు కల్పించామన్నారు. 24 నుంచి 48 గంటల్లో వారి ఖాతాల్లో నగదు జమ చేసే విధంగా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఎన్ఆర్‌జీఎస్ నిధులతో రైతులకు గోకులం షెడ్లు నిర్మించామన్నారు. గోనె సంచులు అడిగిన రైతులను సైతం పౌర సరఫరాల శాఖ మంత్రిగా ఉన్న కారుమూరి వెంకటనాగేశ్వరరావు అవహేళన చేశారని గుర్తు చేశారు. ధాన్యం డబ్బులు చెల్లించలేదని అడిగిన రైతులను సైతం ఎర్రిపప్పు అంటూ దుర్భాషలాడినట్లు చెప్పారు. రాష్ట్రంలో దాదాపు 60 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడిన రైతులకు అన్ని సంక్షేమ పథకాలను అమలు చేయడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# సామాజిక తనిఖీల పేరుతో లక్షలాది రూపాయలు రికవరీ చేయటం దుర్మార్గం



**ఏలూరు,మేజర్ న్యూస్ :** కొల్లేరు ప్రాంత ప్రజలకు జీవనాధారంగా ఉన్న మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి పనులు రాబోయే కాలంలో జరుగుతాయో లేదో అన్న ఆందోళనలో ప్రజలు ఉన్నారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ ఆరోపించారు. మంగళవారం నాడు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలోజిల్లా డ్వామా పీడీ వెంకట సుబ్బారావుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి రామకృష్ణ మాట్లాడుతూ కొల్లేరు నిత్యం నీటితో నిండి ఉన్న ప్రాంతం అన్నారు. ఇలా నీటితో నిండి ఉన్న ప్రాంతంలో ఉపాధి హామీ పనులు జరుగుతున్న నేపథ్యంలోనే సామాజిక తనిఖీలు చేయాలని తెలిపారు. కానీ అధికారులు సంవత్సరం తర్వాత పనులు పూర్తయిన తర్వాత వచ్చే సామాజిక తనిఖీల పేరుతో లక్షల రూపాయలు రికవరీలు రాయడం వలన మెట్లకు, ఉపాధి కూలీలకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని మండిపడ్డారు. రికవరోలు చేయాలంటూ జిల్లా అధికారులు ఏపీడీలు ఫీల్డ్ అసిస్టెంట్లను వేధించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కొల్లేరు ప్రాంతంలో సుమారు 6,7 అడుగుల లోతులో పంట కాలువలలో కూలీలు పనిచేస్తున్నారని తెలిపారు. మురికి కాలువలను రాజకీయ నాయకులు ఒత్తిడితో ఉపాధి హామీ పనిలో లేని పనులను కూడా చేయించడం వలన ఫీల్డ్ అసిస్టెంట్లకు మేట్లకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందన్నారు. దీనివలన ఫీల్డ్ అసిస్టెంట్లు మెట్లు లక్షలాది రూపాయలు రికవరీలు కట్టాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మహంకాళి రావు ,జిల్లా నాయకులు నాగేశ్వరావు, రాజశేఖర్ పాల్గొన్నారు.

# వ్యక్తిగత,జాతీయ ప్రయోజనాలకు పరిశోధనలు కీలకం







**ఏలూరు,మేజర్ న్యూస్ :** వ్యక్తిగత,జాతీయ ప్రయోజనాలకు పరిశోధనలు కీలకం. పరిశోధనలు వివిధ రంగాలలో నడిపిస్తూ సామాజిక అభివృద్ధికి దోహదపడతాయని డాక్టర్ కే చంద్రశేఖర్ అన్నారు. స్థానిక సెయింట్ థెరెసా మహిళా స్వయం ప్రతిపత్తి కళాశాలలో మంగళవారం ప్రపంచ, కుటుంబ, సమాజ ఆరోగ్యం జీవవైద్యశాస్త్రంలో నూతన ఆవిష్కరణలు' అనే అంశంపై నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో సౌదీ అరేబియా కు చెందిన మెడికల్ అకాడమీ ప్రొఫెసర్, రీసెర్చ్ కోఆర్డినేటర్ డాక్టర్ కే చంద్రశేఖర్ ముఖ్యవక్తగా ప్రసంగించారు. నిరంతరం అభివృద్ధి చెందుతున్న పరిశోధనా పద్ధతులు జ్ఞానాన్ని వెలికితీయడానికి,సంక్లిష్ట సమస్యలను పరిష్కరించడానికి కీలకం అన్నారు. ఆయన "వ్యక్తిగత ,జాతీయ ప్రయోజనాల కోసం పరిశోధనలో పురోగతి,పరిశోధన పద్ధతులు అనే అంశంపై" ప్రసంగించారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జాన్ అమృతం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆమె తన ప్రసంగంలో యుక్త వయసులో ఉన్న విద్యార్థినులు ఆరోగ్యం పట్ల ఏ విధమైన శ్రద్ధ తీసుకోవాలో వివరించారు. వ్యక్తిగత, ప్రజారోగ్య ఫలితాలను మెరుగుపరచడంలో సహకార ప్రయత్నాల ప్రాముఖ్యతను ఆమె నొక్కి వక్కాణించారు.జ్యూరిచ్ నుంచి విచ్చేసిన డాక్టర్ టి. వినయ్ భూషణ్ నరాల సంబంధిత వ్యాధులు,అత్యవసర పరిస్థితులపై ప్రజల అవగాహన, తక్షణ అవసరాలు అనే అంశంపై ప్రసంగించారు. యూఎస్ లోని శిశు వైద్యురాలు డాక్టర్ వాణి వీరమాచనేని, పిల్లల సంరక్షణలో నూతన విధానాలు ,రోగ నిర్ధారణ లొ సాంకేతిక విప్లవాలు అనే అంశంపై ప్రసంగించారు. మైలాన్ ఫార్మసిటి కల్స్ వైద్య సలహాదారు డాక్టర్ టి విజయ్ భూషణం, క్లినికల్ డెవలప్మెంట్ అండ్ మెడికల్ అఫైర్స్‌లొ ఉపాధి అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ సిస్టర్ మెర్సీ మాట్లాడుతూ జాతీయ అభివృద్ధిలో సమాజారోగ్యం పోషించే కీలకపాత్రను గుర్తు చేశారు.స్థానిక సెయింట్ జోసెఫ్ డెంటల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ స్లీవరాజు ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని జువాలజీ విభాగాధిపతి డాక్టర్ ఆర్ ఇందిర, డాక్టర్ కే మాధవి రాణి, డాక్టర్ ఎస్ ప్రతిమ కుమారి, ఎన్ లక్ష్మీ ప్రసన్నలు నిర్వహించారు. నిర్వాహకులను కళాశాల యాజమాన్యం,అధ్యాపకులు అభినందించారు.

# లయిన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెరిట్ విద్యార్థికి రూ.25 వేలు ఆర్థిక సహాయం




**ఉండి,మేజర్ న్యూస్:** విద్యతో ఉన్నత శిఖరాలు అధిరోహించ్చవచ్చని లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్సులు డాక్టర్ గాదిరాజు రంగరాజు, పెన్మెత్స రంగప్రసాదరాజు అన్నారు. మంగళవారం ఉండి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉండి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో సీనియర్ ఇంటర్ చదువుచున్న ఆర్థికంగా వెనుకబడిన మెరిట్ విద్యార్థిని ఎ. శైలజకు రూ, 25 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు కాలేజీ ప్రిన్సిపాల్ యేలూరుపాటి రామలక్ష్మి అధ్యక్షత వహించారు.సెంకడ్ వైస్ ప్రెసిడెంట్ ముదునూరి శివరామరాజు, క్లబ్ అడ్మిన్ట్రేటర్ రుద్రరాజు నరసరాజు మాట్లాడుతూ మెరిట్ విద్యార్థులను ప్రోత్సాహం ఇవ్వటంలో లయన్స్ క్లబ్ ముందుంటుంది అన్నారు. ఎస్. బి. రిటైర్డ్ మేనేజర్ ఇందుకూరి గజపతి రాజు మాట్లాడుతూ గురు శిష్య సంబందాలు పలుస పడుతున్నాయి అన్నారు. దాతలు ముదునూరి సూర్య కుమారి, ముదునూరి శివరామరాజు, ద్వారంపూడి నారాయణ రెడ్డి, సత్తి బ్రహ్మారెడ్డి, ఇందుకూరి గజపతి రాజు ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో లయన్ కలిదిండి సీతారామరాజు, సూర్య కుమారి, లెక్చరర్లు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## మేము సైతం బృందం నిత్యావసర సరుకులు అందజేత



**ముదినేపల్లి,మేజర్‌న్యూస్:**మేమ సైతం బృందం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పేదలకు , ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తన్ని అందిస్తోంది. ముదినేపల్లి మండలంలోని పెయ్యేరు గ్రామంలో వైఎస్ఆర్ కాలనీలో రావూరి వెంకట్రావు భార్య అమ్మాజీ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సంగతి తెలుసుకున్న బృందం సభ్యులు మొవ్వ ఫణింద్ర నెలకు సరిపడా నిత్యావసర సరుకులు, బియ్యం, కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దాకరం సర్పంచ్ జాస్తి రాజా, భూపతి రవీంద్ర , పాస్టర్ ఉచ్చుల విజయ్ కుమార్ , మద్దా కోటేశ్వరరావు , నాగదాసి విజయ్ ,బందుల సాగర్, స్పర్జన్ రాజు, బట్టగాని ఏసుదాసు, గంజి ధర్మరాజు, దాసరి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్ పోటీలలో బంగారు పతకం సాధించిన సాకిల్ బాబు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక అల్లూరి సీతారామరాజు స్టేడియంలో అథ్లెటిక్స్ విభాగంలో రన్నింగ్‌లో తర్ఫీదు పొందుతున్న సాకిల్ బాబు ఇటీవల బాపట్ల జిల్లా చీరాలలో నిర్వహించిన 36-ఏ పీ స్టేట్ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ పోటీలు ఈ నెల 9,10,11 చీరాలలో అండర్-18 బాయ్స్ విభాగంలో 100 మీటర్లు పరుగు పందెంలో బంగారు పథకం కైవసం చేసుకొన్నాడు. ఏలూరు జిల్లాకు చెందిన కెఎస్ఎస్ సాకిల్ బాబు,రాష్ట్ర బెస్ట్ అథ్లెట్గా కూడా అవార్డు దక్కించుకున్నారని లక్ష్య అథ్లెటిక్స్ వ్యాయామ ఉపాధ్యాయులు దేవరపల్లి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు స్టేడియం మార్నింగ్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పత్తిపాటి నాగ విగ్నేశ్వర రావు,గౌరవ అధ్యక్షులు ఎస్ ఎం అక్బర్,విశ్వనాథ మాధవరావు, కొమ్మా నాగరాజు,జల్లా వీరభద్రరావు,జంపా సూర్యనారాయణ, ఏసుబాబు, సోషల్ సర్వీస్ గొంతిన రామకృష్ణ, ఎస్ కే సత్తార్, మరడాని అచ్యుతరావు,జగదీష్న్ వాకర్స్ పెద్దలు,తోటి క్రీడాకారులు, వివిధ వ్యాయామ, క్రీడల ఉపాధ్యాయులు తదితరులు చిరంజీవి కె ఎస్ ఎస్ సాకిల్ బాబును అభినందించారు.

# వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్‌కు ప్రోత్సాహం

- ఉత్పత్తులకు కేంద్ర, రాష్ట్రాల ప్రోత్సాహం
- మార్కెటింగ్, బ్రాండింగ్‌లలో యువత,మహిళలకు ఉచిత శిక్షణ



**ఢిల్లీ/ఏలూరు,మేజర్ న్యూస్ :** వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ (ఓడిఓపి) ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు కేంద్ర పరిశ్రమలు, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక విభాగం (డిపిఐఐటి)ప్రత్యేక కార్యక్రమం చేపట్టిందని కేంద్ర వాణిజ్యం ,పరిశ్రమలశాఖ సహాయమంత్రి జితిన్ ప్రసాద తెలిపారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాల సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు లోక్ సభలో కేంద్రమంత్రి సమాధానం ఇచ్చారు. ఓడిఓపి ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు “డిజిటల్ ఓడిఓపి గిఫ్ట్ క్యాటలాగ్” ప్రవేశపెట్టామని, ఇందులో 1000కి పైగా ఉత్పత్తులు లభిస్తాయని,వాటిలో ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఏటికొప్పాక బొమ్మలు, ధర్మవరం చీరలు వంటివి ఉన్నాయని కేంద్ర మంత్రి వెల్లడించారు. ఈ ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు పిఎం ఏక్తా మాల్స్ పేరుతో నిర్మాణాలు చేపట్టామని, ఇందులో భాగంగా విశాఖపట్నంలో 5 ఎకరాల్లో పీఎం ఏక్తా మాల్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ,172 కోట్లతో సమర్పించిన డీపీఆర్ ను డిపిఐఐటి ఆమోదించిందని,నిర్మాణ పనులు కూడా మొదలయ్యాయని,ఈ ప్రాజెక్ట్ మే 2026 నాటికి పూర్తి అయ్యే అవకాశం ఉందని కేంద్ర మంత్రి చెప్పారు. ఓడిఓపి ఉత్పత్తుల ప్రోత్సాహంలో భాగంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 26 జిల్లాల్లో మొత్తం 99 ఉత్పత్తులను (23 ప్రాథమిక, 19 ద్వితీయ, 13 తృతీయ, 18 ఇతర వర్గాలు) గుర్తించడం జరిగిందని,ఇందులో వ్యవసాయరంగం నుంచి 7,ఫుడ్ ప్రాసెసింగ్ నుంచి 5, హస్తకళలకు సంబంధించి 29, చేనేత నుంచి 32, తయారీ రంగం నుంచి 6, సముద్ర ఆధారిత ఉత్పత్తులు 3, ఇతర రంగాల నుంచి మరో మూడు ఉత్పత్తులను గుర్తించడం జరిగిందన్నారు. ఈ ఉత్పత్తుల ప్రోత్సాహం కోసం డిపిఐఐటి నుంచి ప్రత్యేక సాయం అందించే ఏర్పాటు ఏదీ లేదని, రాష్ట్ర ప్రభుత్వమే దీనిపై బహుముఖ కార్యక్రమాలు నిర్వహిస్తోందని కేంద్ర మంత్రి జితిన్ ప్రసాద స్పష్టం చేశారు.

# విద్యార్థులు మత్తు పదార్థాలు, ర్యాగింగ్‌కి దూరంగా ఉండాలి





**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్:** విద్యార్థులు మత్తు పదార్థాలకు, ర్యాగింగ్ కి దూరంగా ఉండాలని, ర్యాగింగ్ కు పాల్పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఏలూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ బోయపాటి శ్రీలత సూచించారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్ర ప్రదేశ్‌లో అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని యాంటీ ర్యాగింగ్ డే, నశా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భం గా శ్రీలత మాట్లాడుతూ విద్యార్థులు ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మత్తు పదార్థాల వినియోగానికి దూరంగా ఉండాలని వివరించారు. ఏలూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కే.వి.ఎన్.ప్రభుకుమార్ మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. విద్యార్థుల ఆలోచనలు ఎల్లపుడు లక్ష్య సాధనపైన, తల్లిదండ్రుల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చేలా ఉండాలని తెలిపారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల తలెత్తే దుష్పరిణామాలు, ఆరోగ్య సమస్యల గురించి పవర్ ప్రజెంట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ సీనియర్ విద్యార్థులు, జూనియర్ విద్యార్థులతో స్నేహాభావంతో మెలగాలని సూచించారు. తాడేపల్లిగూడెం డీఎస్పీ ధర్మవరపు విశ్వనాథ్ మాట్లాడుతూ ర్యాగింగ్ చట్టాలు చాలా కఠినంగా ఉన్నాయని, ప్రతి విద్యార్థి చట్టంపై అవగాహనను కలిగి ఉండాలని వివరించారు. ఈ కార్యక్రమానికి కో ఆర్డినేటర్ గా వ్యహహరించిన, ఏపీ నిట్ అసోసియేట్ డీన్ డాక్టర్ రాజేశ్వర రెడ్డి మాట్లాడుతూ విద్యాసంస్థలో ర్యాగింగ్, డ్రగ్స్ నివారణ కోసం ప్రత్యేకంగా యాంటీ డ్రగ్స్, యాంటీ ర్యాగింగ్ కమిటీలను ఏర్పాటు చేశామని వివరించారు. తాడేపల్లిగూడెం సీఐ రవి కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ర్యాగింగ్ కు పాల్పడితే ఎలాంటి శిక్షలు విధిస్తారో సెక్షన్లతో సహా వివరించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ తాడేపల్లిగూడెం సీఐ స్వరాజ్యలక్ష్మి, పలువురు ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆదిత్య డిగ్రీ కళాశాలలో విజేతల దినోత్సవం





- అతిథులుగా హాజరైన కేంద్ర మంత్రి,
ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్,అదిత్య చైర్మన్

**భీమవరం,మేజర్ న్యూస్:** భీమవరం ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు కార్పొరేట్ కంపెనీల్లో రికార్డు స్థాయిలో ఉద్యోగాలను సాధించడంతో “విజేతల దినోత్సవం”ను ఘనంగా నిర్వహించారు. ఈ విద్యా సంవత్సరంలో 90 శాతం పైగా ఫైనల్ ఇయర్ విద్యార్థులు మొత్తం 1204 ఉద్యోగాలు పొందారు. భీమవరం త్యాగరాజ భవనంలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ప్రధాన అతిథిగా పాల్గొన్నారు. ఏపీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్,ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి, సెక్రటరీ నల్లమిల్లి సుగుణరెడ్డి తదితరులు హాజరయ్యారు. ముఖ్యులు మాట్లాడుతూ విద్యార్థులు ప్రదర్శించిన ప్రతిభ, సాధించిన ఉద్యోగ అవకాశాలు స్ఫూర్తిదాయకమని అభినందించారు. ప్లేస్మెంట్స్ ట్రైనింగ్, సర్టిఫికేషన్ కోర్సులు, రీజనింగ్ మరియు ఇంగ్లీష్ శిక్షణ ఇచ్చిన యాజమాన్యం,అధ్యాపకులను ప్రశంసించారు.ఒక్క భీమవరం డిగ్రీ కళాశాల నుంచే 1204 ఉద్యోగాలు రావడం ప్రత్యేకమని, కొంతమంది విద్యార్థులు పలు ఆఫర్లు పొందినట్లు నిర్వాహకులు తెలిపారు.

## బిజెపి ఆధ్వర్యంలో పట్టణంలో తిరంగా యాత్ర



**నరసాపురం,మేజర్‌న్యూస్ :** బిజెపి జాతీయ పార్టీ ఆదేశాల మేరకు 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుక సందర్భంగా మంగళవారం నర్సాపురం లో తిరంగా యాత్ర ఇసుక ర్యాంప్ నుండి మొదలుకొని మెయిన్ రోడ్డు, స్టీమర్ రోడ్లలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పట్టణ బిజెపి అధ్యక్షులు రావూరి ప్రసాద్ అధ్యక్షత వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ నాయకులు మునుకోటి వెంకటేశ్వరరావు,జిల్లా కార్యదర్శి వనమల శ్రీనివాస్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ మోచర్ల సత్యకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆగస్టు 15వ తేదీన ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని, దేశభక్తిని ప్రపంచానికి చాటి చెప్పాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా అధ్యక్షురాలు సత్యవతి,ప్రధాన కార్యదర్శులు సత్య భరత్, విశ్వ ప్రతాప్, ప్రోగ్రాం కన్వీనర్ రవి రవి కిరణ్,కొప్పర్తి నరేంద్ర,లీగల్ సెల్ కొప్పర్తి వెంకట్ సంఘాని వెంకటేశ్వరరావు, వాకా వరలక్ష్మి, పిట్ట శోభారాణి, పరిమి రామ కుమార్ ప్రభుత్వ ఆసుపత్రి కమిటీసభ్యులు యనుమల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## అక్షరాస్యత పై వాలంటీర్లకు శిక్షణ




**నరసాపురం, మేజర్‌న్యూస్ :**మండల సమైక్య కార్యాలయము నందు డిఆర్డిఎ ఏపిఎం ఆధ్వర్యంలో ఉల్లాస్ ‘అక్షరాంధ్ర’- అక్షరాస్య తా కార్యక్రమం పై వాలంటీర్లకు మండల స్థాయి శిక్షణా కార్యక్ర మాన్ని నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి కెవివి సత్యనారాయణ పాల్గొని, శిక్షణా కార్యక్రమం పై వాలంటీర్లకు అవగాహన కల్పించారు. మండలంలో డిఆర్డిఏ గ్రూప్‌లలో ఉన్న 2500 మంది నిరక్షరాస్యులైన మహిళలను గుర్తించి, వారికి ప్రతి పదిమంది లెర్నర్ లకు ఒక్కొక్క వాలంటీర్ని ఏర్పాటు చేయడం జరిగిందని, మొత్తం మండలంలో 250 మంది వాలంటీర్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ అక్షరాస్యత కార్యక్రమం జిల్లా అంతటా ఆగస్టు నెల నుండి మార్చి వరకు నిర్వహించుకోవడం జరుగుతుందని, తరువాత ఈ లెర్నర్స్‌కు నేర్చుకున్న అంశాలపై, మార్చి నెలాఖరున పరీక్ష నిర్వహణ ఉంటుందన్నారు.ఈ మండల స్థాయి శిక్షణ కార్యక్రమంలో డిఆర్డిఏ సిబ్బంది, ఏపీఎం జక్కంపూడి నాయుడు,వివో ఏలు, వాలంటరీ టీచర్లు పాల్గొన్నారు.

## ‘నమస్తే’ పథకంపై అవగాహన



**నరసాపురం, మేజర్ న్యూస్:** వీధులలో చెత్తను సేకరిస్తూ జీవనం సాగిస్తున్న వారిని గుర్తించి వారికి మెరుగైన జీవన విధానం కల్పించడమే నమస్తే పథకం ముఖ్య లక్ష్యమని రిసోర్స్ ఆర్గనైజర్ టి.పావని అన్నారు. మంగళవారం పురపాలక సంఘ కార్యాలయంలో కమీషనర్ ఎం.అంజయ్య అధ్యక్షతన నమస్తే పథకంపై సచివాలయం శానిటేషన్ సెక్రటరీలకు, శానిటరీ ఇనస్పెక్టర్ లకు అవగాహ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పురపాలక సంఘ పరిధిలో చెత్తను సేకరిస్తూ జీవనం సాగిస్తున్న వారిని గుర్తించి వారికి వృత్తిపరమైన గుర్తింపు కార్డులు, పిపిఇ కిట్లు, సామాజిక భద్రత ప్రయోజనాలు కల్పించేలా శిక్షణ అందించడం ద్వారా జీవనోపాధిని మెరుగుపరుస్తామని అన్నారు. చెత్తను సేకరించే వారిని శానిటరీ సెక్రటరీలు గుర్తించాలన్నారు.